# తొలి పరిచయం

Harshavardhan reddy malapati

BlueRose ONE.com
Stories Matter
NewDelhi • London

**BLUEROSE PUBLISHERS**
India | U.K.

Copyright © Malapati Harshavardhan 2026

All rights reserved by author. No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means, electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior permission of the author. Although every precaution has been taken to verify the accuracy of the information contained herein, the publisher assumes no responsibility for any errors or omissions. No liability is assumed for damages that may result from the use of information contained within.

BlueRose Publishers takes no responsibility for any damages, losses, or liabilities that may arise from the use or misuse of the information, products, or services provided in this publication.

BlueRose ONE.com
Stories Matter
NewDelhi • London

For permissions requests or inquiries regarding this publication, please contact:

BLUEROSE PUBLISHERS
www.BlueRoseONE.com
info@bluerosepublishers.com
+91 8882 898 898
+4407342408967

ISBN: 978-93-7310-049-4

Cover design: Rohit
Typesetting: Namrata Saini

First Edition: January 2026


నేను కలం పట్టి ఇన్ని నాలు అయినా నాకు కవితం పరిచయం అయింది ని నవ్వ తోనే అందుకే నాఈ పుస్తకం ని నవ్వ కు అంకితం చేస్తున్న...

--తొలి పరిచయం

# ముందు చూపు

నా పేరు మాలపాటి హర్షవర్ధన్ రెడ్డి , నాకు చిన్నప్పటినుండి ఒక చిన్న ఆశ అది ఒక పుస్తకం ఆయన నా చేతుల మీదగా రాయాలి అని.

అందుకే ఇది  నా తొలి పరిచయం నా భావాలకి ఈ పుస్తకానికి .

ప్రతి మనిషి తన జీవితంలో  కొంత మంది మనుషులని చూడగానే నచ్చి వాళ్లతో మాట్లాడుదాం అని అనుకోని కొని కారణాలవల్ల అది జరగకుండా పోతుంది, అలంటి మనుషుల భావాలని నా పదాల ద్వారా వెక్త పరచాలని రాసిన పుస్తకమే ఈ తొలిపరిచయం.. @harshamalapati

# Part-1

ఉదయం 5 గంటలకి ఆకాశంలోని మేఘాలు భూమి మీద వాలినటు మంచు కమేసింది, ఆ మంచు మధ్యలో చల్లగాలి స్నేహం చేస్తుంటే ఎదుట వున్న ప్రపంచానికి ఏదో పరదా కటినటు ఏమి కనిపించాటుములేదు అటువంటి సమయం లో ఏదో నా వైపు వస్తునట్టు చిన్నగా పాదాల అలికిడి వస్తూవుంటే ఏదో తెలియని చిన్న భయం కలిగింది ,

నడిచి వచ్చే పాదాలు ఒకసారిగి వేగం పెరిగింది అంతే గుండే వేగం కూడా అంతే వేగాన్ని అందుకుంది , ఆ చలిలో ఆ భయం తోడుగా వనుకుతువుంటే ఓ చిన్న నవ్వు వినిపించింది ,

ఆ నవ్వు ఎవరిది అనే ఆలోచన నాలోని భయాన్ని పక్కకు దోసి ఆ నవ్వు కోసం ఎదురు చూస్తూవుంది ,ఆలా ఆ మంచు పరాధాలని చిలిస్తూ ముందుకు వస్తుంటే చలికి వణుకుతున్న నా దేహం నుండి వదిలా ఊపిరి తన దేహాన్ని తాకి వెచ్చగా మరి నాకు ఆయువు గ మారింది ,

ఆ క్షణం తనను చుసిన  నాకు తను తొలిపరిచయం, ఆ తొలిపరిచయం లో నాలో ఎన్నో

పదాలు ధైర్యాని పోగేసుకుంటుంటే ఆ క్షణం నన్ను పరిచయం చేసుకోవడానికి వెళుతుంటే అపుడు ఒక్కసారిగా వాన నా ప్రయత్నాన్ని ఆపేసింది , నీటిలో ఒక్కసారిగా కరిగిపోయే మంచులా తనుకూడా కనిపించకుండా పోయింది,

నేను ఇంటికి వేలి ఆలా కూర్చొని ఆలోచిస్తూ ఉంటే అపుడు నాలో వున్న కళను మొత్తం వాడి మొదట రాసిన కవిత ఇది ..

“చిన్నపుడు పెద్ధల మాటలతో తెలిసే కొన్ని గొప్ప విషయాలలో ఒకటీ తోకచుక్క ,

తోకచుక్కను చూస్తే మనకు నచ్చిన వాల్లను కలపడం లేదా,

అందమైన జ్ఞాపకాలకు దారి చూపించడం లేదా,

అద్భుతమైన అందాలతో కొంత సమయం గడపడం ఇలాంటివి జరుగుతాయి అని అంటారు ,

నాకు తెలియక ఎప్పుడైనా చూసానేమో దేవుడి మందిరంలో మందారపువ్వులతో నవ్వుతూ కనిపించి,

అంత అందమైన జ్ఞాపకం దొరుకుతుంది అని ఏనాడూ ఆలోచించలేదు ,

అంత అద్భుతంతో కొంత సమయం అయినా గడపడానికి అవకాశం వస్తాది అనుకోను లేదు,

అంత అవకాశంలో ఎంత పని చేసిన కొంత అలసట కూడా లేదు ,

కానీ గాలి లేక నినుండి జారిన చిన్న చెమట చుక్క ను చూసి ఎంతో ఆలసటా హృదయానికి చేరింది,

ఇంత ఆలోచన నిను చుసిన కొంత సమయంలో కలిగింది అంటే కారణం నిను చుసిన నిమిషామ లేదా ఆ నిమిషంలో కలిగిన ఓ చిన్ని ఆశ..

ఎందుకో తెలియదు ఇంత దూరం భూమికి.. ఆకాశాన్నికి ,

ఎందుకో తెలియదు ఇంత భారం తల్లికి.. భూమికి ,

ఎందుకో తెలియదు ఇంత సుఖం దురాన్నికి .. ప్రేమకి,

ఎందుకో తెలియదు ఇంత దూరం నీ మనస్సుకి .. నా మనస్సుకి ,

ఎందుకో తెలియదు ఇంత అవసరం ఆశకి దురాశకి,

కలగన్న ప్రతిసారి కలగా వచ్చి భూమికి ,

కనులు తెరిచిన వెంటనే ఎగురుతావు ఆకాశాన్నికి ,

ఏ పని లేక నీ ఆలోచనలతో వుంటే భారంగా తల్లికి,

ఏ తోడు లేక నడుస్తుంటే గుండే బరువు.. నా బరువు అవదా భారం భూమికి,

మనస్సులో తెలియని సుఖం మన మధ్య ప్రేమకి ,

అది గడిచిన.. గడిపిన ప్రతిరోజు సుఖం మనస్సుకి .. మరణాన్నికి ,

గడిచిన రోజులు పక్కనే వున్నా అర్ధం గాని ఆలోచనతో అయిన దూరం తెలుసు నీ మనస్సుకి .. నా మనస్సుకి ,

అందుకే ఈ చిన్ని ఆశ ,

నీతో ఈ జీవితం పంచుకోవాలన్న ఓ దురాశ.."

ఆలా మొదటి ప్రయత్నం నిన్ను చుసిన ఆ క్షణం లో జరిగింది.

# Part-2

కొని రోజులు తరువాత మరల నడుస్తూ వెళుతుంటే ఒక వాన చినుకు ఆలా నను తాకి నిను గుర్తుచేసింది, ఆ రోజు ఎలా నా ప్రయత్నానానికి అడ్డుపడింది అని , చిన్న చినుకు పెద్ద వాన గ మరి వాన నీటితో నెల ను ముంచివేస్తే ఆ నీటిలో నడుస్తున్న నాకు మరల అదే నవ్వుతో రెండో సారి కనపడవు వర్షపునీరు నీపై పడుతునాటు లేదా ఆ వాన జల్లు లో నువ్వు తడుస్తునట్టు లేదు ఏదో నీఅంధానికి వాన దేవుడు మురిసిపోయి ఆ నీతో నిను అభిషేకిస్తున్నటు వుంది.

ఆలా వెళ్తున్న నువ్వు తడవకుండా ఉండడానికి ఓ ఇంటిముందు నిలిచుకొని ఉంటే పైన నుండి ఎవరో సబు నిన్ను పోశారు అది చూడడానికి నాకు ఏదో వాన నీరు అభిషేకానికి మేఘాలతో అలంకరిచినటు వుంది కానీ నాలోని పదాలు జలపాతంలా ని చంతకు చేరాలి అని ఆశపడుతూ ఉంటే అక్కడ గోడపైన పెట్టిన సున్నిపిండి నీటితో కలిసి కారుతూ నిను తాకింది అది క్షణం న మదిలో ..

"తలనీలాలు నది నీల స్థానాలు, నుదిటి రాత మెరుపులకు సబ్బు నురగలు,

శరీర సౌందర్యానికి సున్నిపిండి ఆదారాలు,

నిటి వెలుగుకు అడుగట్టగా సబ్బు నురగ తెరచాపలు ,

వాలు జడల నుండి పాదాల వరకు జారు నిటి పరవలు,

నుదిటి గీతల పైనుండి జారువాలుగా జారే దేహపు చినుకులు,

ఏటవాలుగా జారె చినుకు వేగాన్నికి తట్టుకోగలదా నెల సౌదాలు.."

ఇంతలో వాన పెద్దది అవగా నువ్వు వెళిపోయావు ,

నిన్ను కలవాలిఅని అనుకొన్న ప్రతిసారి వాన దానిని కలలా గా మారుస్తుంది..

# Part-3

ఒక రోజు నడుస్తూ పోతుంటే దూరంగా ఒక చిన్ని శబ్దం వినిపిస్తూవుంటే వెతుకుంటూ వెళ్తే అక్కడ వినిపించిన గొంతు ఎంఓరోజుల ముందు నేను వెతుకుతున్న గొంతు అని ఆనంద పడా గాని ఎక్కడో జరిగిన ఒక కథ అది అమ్మాయిని రేప్ చేసి చంపారు అని చెప్తుంటే దాని మీద నువ్వు ఒక కమ్మటి కావ్యం తో బాధను చీకటితో అలాగే వెలుగును ఆనందంతో కొని వాక్యాలతో నువ్వు అలంకరించిన విధానం నను శిలను చేసింది..

"చీకటి నలుపుకు రాజు,

శరీరంపే వేసిన నల్లరంగు బట్టలు శరీరాన్నికి అందాన్ని ఇస్తుందేమొ గాని,

నల్లరంగు ను కప్పుకున్న ప్రపంచం ఈ దేహాన్నికి ఎప్పటికి అందాన్ని ఇవ్వదు ,

కారణం వెలుగు మద్య తిరిగే నల్లరంగు బట్టలు,

వెలుగు నే కమివేసే నల్లని చీకటి,

అందుకే మనల్లన్ని కన్నా వారు ఎప్పుడు చిక్కటిలో ఎందుకురా అంటారు,

ఒక్కోసారి చీకటి మనిషి కన్ను తెరిపిస్తుంది,

ఒక్కోసారి అదే చీకటి మనిషి కన్ను మూసివేస్తుంది,

కారణం చిన్న చప్పుడు గుప్పెడు గుండెను కదిలిస్తుంది,

ఆరు అడుగుల దుప్పటి శరీరాన్ని కప్పివేసిస్తుంది,

అంత కష్టపడ్డ దేహం విశ్రాంతికే మూసినా రెండు కన్ను రెప్పలు,

కన్ను రెప్పలు మూసి నిద్రించు మనిషి,

ఒక్కే బాటన నడిచిన పాదం,

తోడు లేని నడక ప్రయాణం ,

గుండె చప్పుడుని బందించిన భయం,

జంతువుల అరుపులు,

చీకటి కేరింతలు పెరిగిన పాదం యొక్క వేగం,

మోతులో చిక్కిన మనిషి ప్రయాణంలో  అడ్డువస్తే ,

వేగంలో వుండే ఆప్రయణం ఒక్క సారిగా,

కామ ఉచ్చులో పడి శ్వాసని ఆపితే,

పరిగెత్తిన అడుగులు,

నిన్ను నడిపించిన దారి,

రెండు నీకు కనిపించవు ఎందుకు అంటే నీదేహం కూడ చీకటిలో కలిసిపోయింది,

చీకటి లో నిద్రించు మిత్రమా ,

వెలుగులో నడిపించు,

లేదా విజ్ఞానంతో సాధించు ,

నీ చివరి అడుగు ని కోసం చూసే కన్నులకి వెలుగును ఇవాలిగాని ,చీకటిని కది ..”

నీమీద వున్న నా అభిప్రాయం నాతో నడిచే నా నిద్రకే తెలుసు ఎందుకంటే ఈ ప్రపంచంలో మన గురించి ఎక్కువగా తెలిసేది మన నిద్రకే ఎందుకంటే అది మన నీడ కాబట్టి .

ఆ క్షణం నాలో నీ  పైన కలిగిన ఆ భావన బలపరింది ఎందుకంటే చీకటి అంటే అందరికి రాత్రి గుర్తువస్తుంది అలాగే

వెలుగు అంటే పగలు గుర్తుకువస్తుంది అంతేకాకుండా నీవు చెపిన కవితలో చీకటి అంటే మనిషి మదిలో కలిగే దుఃఖం అలాగే వెలుగు అంటే అదే మనిషి మదిలోనిండిన ఆనందం.

నేను చిన్నపుడు ఒక తండ్రి పై రాసిన ఒక చిన్న కవిత గుర్తుకువస్తుంది

"ఓ చిన్ని ప్రపంచం ,

ఆ ప్రపంచం అంతా చీకటి మాయాం,

తనువే వెలుగయి ఇంటిని చేరగా,

తన నీడన దాగిన శిశివులకు అడిగినపుడు ఆనం అందిస్తూ,

వాళ్ళు నడిచే రహదారిలో వారి జీవితపు మైలురాయిని గుర్తుచేస్తూ,

నిరుపణం కష్టంలో నీ కష్టం అనే కొవ్వేతి నీరుగా కరిగి కుటుంబాన్ని అభివృద్ధి చేసి,

నిర్జీవం అయి నేడు ని శరీరాన్ని పూర్తిగా చీకటికి అర్పించావా.."

మన ఇద్దరి కవిత లో చీకటికి భావం ఒకటే నీవు స్త్రీ గురించి ప్రస్తుత కలం లో కొని చోట్ల జరిగే దాని బట్టి రాసావు నేను తండ్రి కష్టం గురించి తాను లేకుంటే కుటుంబం పరిస్థిగురించి రాసా. అందుకే అనుకుంటా చుసిన ప్రతి క్షణం నిను మరల చూడాలి అని కోరిక మదిలో కలుగుతుంది ..

కొన్ని సంవత్సరాల ప్రయాణం శ్రమ ఒక రోజు కోసమే ఆలా ఆ రోజుకు వేసిన వేళా అడుగులలో ఎన్నో కష్టాలు ఎంతో బాధ కూడిన ఆ ప్రయాణం తో సాధించిన ఒక విజయం ..

# Part-4

ఆలా ఆకాశం వేపు చూస్తూ నీ కోసం ఆలోచిస్తూ ఉంటే

పాత రోజులలో నిధి వేట గురించి ఎక్కువ గా చెప్పుకునేవారు ఎందుకు అంటే అప్పటిలో పరిపాలించిన రాజులు వాలా నిధి ఎవరికీ దొరకకూడదు అనో వేరే రాజ్యం యొక్క రోజులకి దక్కకూడదు అని వాలా నిధి ని కొన్ని ప్రాంతాలలో దాచే వాలు అందుకే భారతదేశం లో నిధి వేట ఎక్కువ జరిగేవే అయితే అలంటి రోజులు లో జరిగిన ఒక కథ నా ఉహలలోనుంచి ఎనుకొన కథ ఇది.

పది మంది తో కూడిన ఒక గుంపు నిధి వేటకి బయలుదేరారు అయితే ధారి పొడవునా తినడానికి తిండిని అలాగే కొన్ని సరుకుల్ని తీసుకొని మొదలపెట్టారు.

దారితెలియడానికి పటం ని తీసుకొని మొదలపెట్టారు అయితే కొంత దూరం నడిచి వాల్లకి

ఆకలివేసింది దానితో ఒక చోట ఆగి వాళ్లుతెచుకొన్న ఆహారాన్ని తీసి తినడం మొదలపెట్టారు ఇంతలో వర్షం పడడం మొదలైనది అంతే వాలు ధించిన వస్తువులు అన్నిఎత్తుకొని పరిగెత్తడం మొదలుపెట్టారు ఏదయినా చెట్టు లేదా వేరే ఏమైయినా ఉందా అన్ని వాలా తలని దాచుకోవడానికి కానీ ఈ లోపలే వాలా తెచుకొనవి అన్ని తడిచిపోయాయి కొంత సేపుతరువాత వర్షం ఆగింది.

అందరూ మల్లీ తిరిగి ప్రయాణం మొదలుపెట్టారు వర్షానికి తడవడం కారణంగా వళుతేకున వస్తువులు కొంచం బరువు గా మారాయి ఇయినా గని ఎలాగోలా నడవడం మొదలు పెట్టారు కొంత చేపటికి మరల ఆకలి వేసింది కానీ వర్షం కారణంగా అన్ని తడిచిపోయాయి ఆకలిని తట్టుకొని ప్రయాణం మొదలుపెట్టారు కొంత దూరం వేలాకా శరీరం లో కొంచం కొంచం శక్తీ షిణిస్తు వుంది ఆకలి కేకల మధ్య ఒకొక్కరు దారిమద్యలో పడిపోతూ వచ్చారు చేసేది ఏమిలేక మోసే

బరువును వదిలేసి పడిన మనుషులను ఎత్తుకొని వెలసాగారు కానీ వాలు వేలే దారులలో ఒక కొండా అడ్డువచ్చింది దాని దాటితే వాలు చేరాలిసిన నిధి కి దారి దొరుకుతుంది అంతే ముందుగానే అలిసిపోయిన ఆ పది మందికి ఆ కోన ఒక నరకం ల కనిపించింది ఏది అయితే అది అయింది అని వాలు కొండా ఎక్కడం మొదలు పెట్టారు కొని అడుగులు వేయగానే వాళ్లకి వాలా శరీరం మె బరువుగా మారుతుంది ఆ సమయం లో వాలా బుజాల మీద వున్న వేరే వాలని మొయ్యలేక వాలని అక్కడే వదివేసి వెళ్లరు పడుతూ లేస్తూ ఎలాగోలా కొండని ఏకారు .

వాలుచేరాలిసిన నిధికి వాలుచేరారు కానీ ఆ నిధి ని చూడగానే వెలుపడ శ్రమ నే కాదు వాళ్లతో వచ్చిన వాలాను కూడా మరిచి పోయేలా చేసింది .

ఒకరి ఒకరు చంపుకోవడం మొదలు పెట్టారు చివరికి ఒకడు మిగిలాడు వాడు ఆ నిధి తో దాటుతున్న సమయం లో అక్కడ ఒక చిన్ని వంతానా వుంది దాని దాటితే ఇంకా ఆ నిధి తనదే అనుకొన్నాడు సరేగాని వేతన ఎక్కి అడుగు లో అడుగు వేసుకొంటూ వెళ్తున్నాడు వంతన నుండి కిందికి చూస్తే కింద ప్రవహిస్తున్న నది .

ఆ వంతన బరువుకు ఊగడం మొదలు అయింది కొంచం కొంచం గా ఆ వంత యొక్క తాడులు తెగడం మొదలయింది అది ఒక సరిగా తెగింది నిధి నదిలో కొట్టుకు పోయింది ఆ మనిషి ప్రాణాన్ని కొలిపోయాడు.

ఆ నది లో కొటుపోయి నిధి ఒక జాలరి వలలో చిక్కుకొంది ఆ జాలరి జీవితం చాల కష్టం లో సాగుతుంది బహుశా అందుకేమో తన చంతకి చేరింది ఆ నిధి .."

జీవితం లో ఒకరు మనతో ఉండటం అనేది మన చేతిలో ఉండదు ఎందుకంటే సమయం ఒక నదీప్రవాహం లాంటిది అందులో పడ్డ మనసి అయినా ఏదయినా దాని గమ్యం

ముందుగానే నిర్ణయించ పడింది .. న జీవితం లో కూడా నిను చూడడం అనేది నా జీవిత ప్రవాహం లో జరిగిన ఒక అదృష్టం లాంటిది .

కొన్ని వేళా పోగులను కలిపి ఒక మంచి చీర చేస్తారు ,కొన్ని వేళా సంవత్సరాల క్రితం చీర కేవలం ధనికులేకి ఉండేది పెదవులు అందరూ మోకాలు పైన వరకు వుండే దుస్తులు వేసుకోవాలి అని నిబంధనలు ఉండేవి తరువాత కొన్ని రోజులు బలవైన పోరాటం వల్ల అలాగే ప్రాణ త్యాగం వల్ల ప్రతి దేహం మీదకి చీర కొంగు కప్పుకుంది. కానీ తెలియదు ఎందుకు మరల ఆ బానిస రోజులకి వెళ్తున్నారో ఎవరి మేపు పొందడానికో తెలీదుగానీ "మాకు తెలుసు మీరు అందం గా వున్నారు అని కానీ ఇలా మీ దేహాన్ని అందరికి చూపిస్తూ నేను అందగతిని అని చెప్పుకొనే అవసరం లేదు.."

నిజానికి అదృష్టం అని ఎందుకు అన్నాను అంటే మన దేశం లో ఎన్నో రకాల సంప్రదాయాలు వున్నాయి వాటి నీ వేసుకొని ప్రతి అమ్మాయి చూడడానికి చాల అందంగా కనిపిస్తారు కానీ ఒక్క చీర లో నే అమ్మాయి ఒక్క దేవకన్యగా కనిపిస్తుంది ఎందుకంటే చీర ఆరడుగుల వస్త్రం కాదు ఒక్క అందమైన ఆభరణం .. నిన్ను చుసిన ఆ క్షణం అది ఆభరణం కాదు నీ దేహానికి అది ఒక్క గొప్ప అలంకరణ అని తెలిసింది .

# Part-5

చాల పాటలతో గాని లేదా చాల కవితలలో స్త్రీ అందాలను చాల బాగా వర్ణిస్తూవుంటారు ,

ఆ సమయం లో అంత వర్ణనా ఏముంది అని ఆలోచిస్తూ ఉంటే చల్లగాలి ఆలా నినుండి నాపైకి వచ్చింది ఆ క్షణం చలగాలే కదా అని అనుకొన్న గాని కొంచం ఆలోచిస్తే  తెలిసింది అది చల్లగాలి కాదు పైట గాలి అని దాని వేసుకొని పిల్ల గాలి అని.

గాలి పుట్టుక ఎక్కడిదో ఎవరికీ తెలియదు ఎవరికారణం దాని పుట్టుక జరుగుతుందో తెలియదు కానీ అది లేకుంటే మనం ఉండలేము అంతలా మన ప్రాణానికి అవసరంగా మారింది నిజానికి ప్రకృతి లో చాల వాటి పుట్టుక ఎలా జరిగిందో తెలుసుకోవడానికి చాల సమయం కావాలి కానీ ఈ సమయం లో నాకు గుర్తుకొచ్చిన చిన్ని కథ ..

"నాలుగు ఎకరాల రైతు తాను కష్టాపడి మినుములు పంట గా వేశారు అయితే ఆ ఎండా లో ఆ పంట కి నీరు పోస్తూ అపుడపుడు పురుగుల మధు కోరుతూ చాల అపురూపంగా చూసుకొంటున్నాడు ఎందుకంటే ఆ పంట ఇచ్చే దిగుబయితో తన ఇళ్లునడపాలి కాబట్టి అయితే ఎండా ఎక్కువగా అవటంవల్ల కొంచం అలసటగా అలాగే  నీరసంగా  దాహంగా అనిపించింది .

సరే అని నడుచుకొంటూ ఆలా వెళ్లి ఒక చెట్టు కింద కూర్చున్నాడు అపుడే ఆ చెట్టు నుడి కొంచం గాలి తన తనువును తాకింది అంతే ఒక్కసారిగా అంత మరిచాడు చిన్నగా నిద్రలోకి జారాడు . కొంత సేపు తరువాత మిగతా పని పూర్తి చేసుకొని ఇంటికి వేలాడు బాగా పని చేసాడు కదా కొంచం నిద్ర వస్తుంది సరే అని తిని పొనుకోవడానికి వేలాడు గాని ఇంట్లో కరెంటు లేదు అపుడు తన భార్య ఇసనకర్ర ను తెచ్చి ఇసరడం మొద్దలు పెట్టింది దాని నుండి వచ్చిన గాలి ద్వారా చిన్నగా నిద్రలోకి జారాడు.

ఆలా కాలం జరుగుతువుంది కొన్ని రోజులకి పంట కోసారు ఆపంట ని కలామ్ వేసి ఇత్తనాలను వేశారు అయితే కొని ఇత్తనాల కాయల నుండి వేరు అవలేదు దానితో ఆ రైతు ఆ కాయలను సేకరించి వాటిని కర్రలతో బాగా కొట్టి వాటిని ఇసరడం మొద్దలు పెట్టారు అయితే కొంచం గాలి దానితో కలిసి చిన్నగా ఆ ఇత్తనాలు వేరు అవడం మొద్దలు అయింది .

చివరికి అని సేకరించి వాటిని అమ్మి ఇంటికి కావాల్సిన వస్తువులు కొనరు..

ఈ కథలో నేను గమనించిన విషయం ఏమిటిది అంటే మొదట రైతు ఎండలో కష్టం చేసి చెట్టు కిందికి వచ్చినపుడు చెట్టు ఇచ్చిన గాలి చెట్టు ద్వారా వచ్చింది కానీ చెట్టు ఇవ్వలేదు కానీ రైతు చెట్టు ఇచ్చింది అనుకొన్నాడు ఎందుకంటే తన కష్టాన్ని చూసి ఆ చెట్టు చెలించింది అని ఏమో ..

ఇంకోసారి రాత్రి నిద్రించడానికి కరెంటు లేకుంటే తన భార్య చేతిలోని ఇసనకర్ర వాలా గాలి వచ్చి తనను ఇద్రించింది .. అపుడు కూడా ఆ రైతు ఆ ఇసనకర్ర గాలి ఇచ్చింది అనుకొన్నాడు ..

ఇంకోసారి ఇత్తనాలు వేరు అవడం కోసం ఇసరడం మొద్దలు పెట్టినపుడు కూడా ఇలాగె గాలి ద్వారా అవి వేరుఅయ్యాయి ..

నాకు అర్ధమయింది ఏమిటిఅంటే గాలి ఎక్కడినుడో పుట్టి మానధగారికి రావచ్చు కానీ ఆ సందర్బం బట్టి తెలుస్తుంది అది ఇజంగా ఎక్కడ పుటుతుంది అని ..

నామీద వాలిన ని గాలి నినుండి వచ్చింది కాబట్టి ఆ గాలికి పుట్టుక ని నుండే జరిగింది ని పైకి వచ్చిన గాలి గమనం అవసరం లేదు దాని గమ్యం ని ద్వారా నా మీదకి..

ఒక్కోకో సారి గాలి గమనం మేఘాలను కదిలిస్తుంది,

ఒక్కోకోసారి చెట్లను కుదిపేస్తోంది ,

ఒక్కోకోసారి పడేవాన దిశను మార్చివేస్తుంది,

గాలి కి వున్న వేగం ఇంత చేస్తుంది అలాగే గాలి కి వున్న నిదానం మనిషిని ప్రశాంతగా నిద్రించడానికి తోడ్పడుతుంది ,

అలాగే ని చీర కొంగు ఎగరడానికి ని కురులు కదలడానికి తోడ్పడుతుంది .

చీర కొంగు ఆకాశానికి ఎగిరి దేశ జెండా ను గుర్తుచేస్తే ,

కురులు కదిలి సముద్రపు అలలను గుర్తుచేసింది,

18వ శతాబ్దం లేదా 17వ శతాబ్దం లోనో మన దేశ దుస్తులు వాడకూడదు అని బ్రిటిష్ వాలు అడ్డుపడి మన స్త్రీలను వస్త్రాలు లేకుండా భారత భూబాగంపె నిలబెట్టినపుడు వాళ్లకి ఏమి చేయాలో తెలియకుంటే ఆత్మహత్యలకు తోడ్పడరు,

ఆ తరువాత స్వతంత్రం వచ్చాక ప్రతి స్త్రీ చేతిలో జాతీయ జెండాను పట్టుకొని నడుస్తుంటే ఆ సమయం లో వీచిన గాలి తమ చేతిలోని జెండానే కాదు తన ఒంటిమీద వున్న చీర కొంగును కూడా ఎగర వేసింది.

ఎందుకు అంటే ఆ క్షణం స్వతంత్రం వచ్చింది దేశానికే కాదు స్త్రీ దేహానికి అని దేశానికి తెలియజేయడానికి.

అందుకే నితో కలగని తొలి పరిచయం తో నా హృదయ దేశానికి పోయిన స్వతంత్రం మరల ని ఆగమనం తో నే అని అనుకుంటున్నా..

# Part-6

ఒక రోజు నడుస్తూ వెళ్తుంటే ఒక వేక్తి బైక్ మీద స్పీడ్ గా వెళ్తున్నాడు నేను అనుకొన్న ఇంటికి త్వరగా వేలాలి ఏమో అనుకొన్న  కానీ మనం ఒకటి అనుకొంటే దేవుడు ఒకటి అనుకొంటాడు కదా తాను వెళేమార్గం లో  సిగ్నల్ పడింది తనతో పాటు చాలామంది గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురు చుస్తునారు కానీ  తాను అనుకొన్నాడు సమయం మిగులుతుంది  కదా అని సిగ్నల్ ని దాటడానికి ముందుకు వేలాడు ఎవరు ఊహిస్తారు మనిషికి సమయం మిగుల్చుకొనే సమయం లో ప్రాణం వాదులు కొంటాడు అని,

ఆ క్షణం నాకు అనిపించింది."

కాలం గాలం వేసిన క్షణం,

మనిషి మాట విడిచిన క్షణం,

భాణమై నీను వెంటాడిన మరుక్షణం,

మరణమే మిత్రమా,

ఏదో సాధించాలని చేపగా ఈసముద్రం లో కి వచ్చావు,

ఎందుకు అని ప్రశ్న నిన్ను ఎదగనిస్తుంటే,

ఎప్పుడు అన్నే ప్రశ్న నిన్ను భయపడనిస్తుంది,

ఏమో అన్నే ప్రశ్నతో నువ్వు ప్రయణించు మిత్రమా మరణం నికు హాయినిస్తుంది

ఎందుకు అంటే,

నాలుగు దిక్కుల ఈ ప్రపంచం ,

నలుగురికి  ప్రేమను అందించి,

నలుగురు భుజాన నిను పంపించి,

నలబై కర్రల మంచంపై నిన్ను కాల్చిన అగ్ని,

అందమైన ఈ దిక్కులలో,

అందమైన మనుషుల మధ్యలో,

ఎన్నో రంగుల అందమైన దుస్తులతో,

అన్ని అందాలను చూసిన కళ్ళు,

అగ్నితో కాల్చగా మిగిలిన అందం తన భూడిదే."

సమయం అందరికి ఒకేలా గడవక పోవచ్చు గాని అందరికి దేవుడు ఇచ్చిన సమయం రోజుకు ఇరవైనాలుగు గెంటలు

"సముద్రం అందరికి ఒకేలా వుంటుంది,

నీకు ఈత వస్తే అది నీకు ముత్యాన్ని ఇస్తుంది,

నీకు వల వెయ్యడం వస్తే అది నీకు చేపలను ఇస్తుంది,

నీవు ఒడ్డున నిలబడితే ని కాళ్ళకి చెమ్మని తాకిస్తుంది,

ఈత రాకపోతే నిన్ను తనలో కలుపుకుని ని ప్రాణం తీస్తుంది,

ని దాహాన్ని ఒడ్డుకు పడవేస్తుంది,

వల వెయ్యడం రాకపోతే వేసిన వలను తిరిగి ఇస్తుంది,

జీవితం కూడా ఓ సముద్రం,

నీవు నేర్చుకొన్న విద్య నీకు ఆనందాన్ని కలిపిస్తుంది ,

నీవు నేర్చుకొన్న కళ నీకు అభిమానాన్ని అందిస్తుంది ,

నీవు అలాగే నిలబడితే కన్నీరు ని పాదాలను తడుపుతుంది,

ఆగిన క్షణం,

అలసిన దేహం,

మానవునికి అది మరణం."

# Part-7

ఎందుకో తెలియదు ఇన్ని రోజులు ఎందుకు నిను ఇంతలా దాచారు ఎవరికీ కనపడకున్న నా లోకానికి కావాలని అని అయితే కాదు గని ఇంకేదో వుంది ..

ఎంతో ఎత్తు లో వున్న కొండా మీద బ్రతుకుతున్నా ఒక కుటుంబం లో చాల సంవత్సరాలు సంతానం లేక బాధపడుతుంటే అక్కడే వున్న ఒక పెద్ద మనిషి తనకు తెలిసిన వాలని అడిగితే వాళ్లకు తెలిస ఒక గుడి గురించి చెప్పారు .

అయితే ఆ గుడి వాలు వున్న దగరనుంది రెండు మైలు కిందికి దిగాలి .

అయినా సరే అని భార్యాభర్తలు ఇద్దరు కలిసి కోన కిందకి దిగి గుడి ని చేరుకొని అక్కడే వున్న పూజారి తో వాలా బాధను చెప్పుకొన్నారు , అంత విని పూజారి ఒక వారం మీ ఇంటినుడి బింది నిండా నీటితో రోజు ఈ అమ్మవారికి అభిషేకం అలాగే కొంత ప్రసాదానం వాడుకొని అమ్మవారికి పేటండి మీ కోరిక నెరవేరుతుంది అని ఆ పూజారి చెప్తాడు.

భార్యాభర్తలు ఇద్దరు కలిసి కంకణం కట్టుకొని వారం రోజులు అమ్మవారికి సేవ చేయాలిఅని నిర్ణయం తీసుకొన్నారు.

ఆ కొండా మీద బింది నీళ్లకోసం వాళ్లు కనీసం నాలుగు మైలు నడవాలి అయినా లెక్కచేయకుండా నడిచి బింది నిండా నిలు తీసుకొని కొంత ప్రసాదం చేసి రెండు మైలు నడిచి అమ్మవారికి అభిషేకం చేసి ప్రసాదం పెట్టి వచ్చేవాళ్లు.

అయితే ఆరురోజుల ఇలానే గడిచింది కానీ ఒకరోజు ఆ దంపతులని పరీక్షించాలి అని అమ్మవారు అనుకొన్నారు ఏమో ఒక్క సరిగా నల్ల మొబ్బు ఆకాశాన్ని కప్పేసింది .

ఒక్కసారిగా పెద్ద వాన దాంతో అందరూ విలువుండే ఇంట్లోకి వేలి పోయారు కానీ ఆ ఇద్దరికి ఏమి చేయాలో అర్ధంకాలేదు

అయినా సరే అనుకోని అమ్మవారి అభిషేకానికి నీటిని సిద్ధంచేసి ప్రసాదానం వండి అది ఇంటిలో తడవకుండా కడవలో దాచి తీసుకోను పోవడానికి సిద్ధమయ్యారు.

వానకు తడిచే సరికి నేల బాగా జారుతుంది అయినా గాని వాలా దేర్యాని కొలిపోలేదు ఎలాగోలా కష్టపడి అమ్మవారికి అభిషేకం చేసారు.

కొన్ని రోజుల తరువాత అమ్మవారి దయ వల్ల ఆడపిల్లకి జన్మనిస్తారు.పుట్టకపుట్టక పుట్టిన బిడ అయేసరికి తనని చాల గాబరం చేసేవాళ్లు . అయితే ఒక్క రోజు ఆ పాప తన నాన్న దగ్గరికి వెళ్ళి నిద్ర రావతుమ్ లేదు ఏమైనా చూపు అని తన తండ్రి ని అడిగింది సరే కదా అని ఆ తండ్రి తన ఒడిలో కూర్చొని పెట్టుకొని చెప్పడం మొదలు పెట్టాడు ..

ఎంతో సంతోషం తో నాకు మీ అమ్మకు పెళ్ళి జరిగింది,

కానీ కొన్ని రోజులు అందరూ మంచిగా మాట్లాడే వాళ్లు ,

కానీ తరువాత పోను పోను అందరినోట ఒకే మాట సంతానం లేదు అని,

కొన్ని రోజులు ఆ మాటలు భాధను కలిగించిన అలవాటు అయింది ,

కానీ ఆ తరువాత నుండి మీ అమ్మ ను అనడం మొదలు పెట్టారు ,

ఎంత గెట్టిగా గుండెను తాకిన తన మొహం మీద చిరునవ్వు మాత్రం పోయేది కాదు,

ఒక్కోకో సారి దేవుడు కి కూడా బాధ కలుగుది కదా ఆలా మా దగరికి ఒక్క పెద్దాయవచ్చి అమ్మవారి గురించి చెపితే తనకు చేసిన పూజలు వల్ల నువ్వు మాకు లభించవు రా ..

అని తండ్రి తన కూతురు ఎలా పుటిందో చెప్పాడు ఆ కథ వింటూ వింటూ నిద్ర లోకి జారింది ఆ కూతురు.

చాలా సారులు అనుకొంటాము తల్లీతండ్రీలు ఎందుకు అంత ప్రేమిస్తారు అని కానీ ఒక్కోకో సారి వాలు మనలని గొప్ప నిధి గ భావిస్తారు ఎందుకంటే పైన కథలో చేపినట్టు కొంత మంది తల్లీతండ్రీలకి పిల్లలు చాలా కష్టం గ జన్మనిస్తారు అలంటి వాలు తమ పిల్లలిని చాలా జాగ్రత్తగా ఒక్కోకో సారి ఎక్కువ ప్రేమ ని చూపిస్తారు అందుకే అందరికి అని త్వరగా లభించవు కదా నా జీవితంలో నిన్ను చుడానికే ఇన్ని రోజులు పట్టింది ఇంకా పరిచయానికి....

# Part-8

ప్రకృతి సుటించిన ఎనో అందాలలో ఒకట్టి చెట్టు,

చెట్టు అందం అని ఎందుకో చిన్న మాటలా అనిపిస్తుంది.

మన చిన్నతనంలో ఎన్నో సారులు తన తోనే ఆడుకొని ఉంటాం,

కానీ ఏ రోజు తాను బాధ పడలేదు మనం తన నుండి దూరం గ వచ్చిన లేకుంటే తననే తొలిగించిన...

కొన్ని రోజుల ముందు ఒక ప్రేమ జంట ఇంట్లో వాలని చెప్పి చూస్తారు కానీ ఎవరు ఒప్పుకోలేదు ఇంకా విడిపోయి ఉండలేక ఎలాగైనా కలవాలని గుడిలో  పెళ్లిచేసుకొన్నారు,

అయితే వాలని ఇంట్లో నుండి బయటికి పంపించారు కారణం వాలా ప్రేమ ఇంట్లో ఇష్టం లేదు ,

సరేలే అనుకోని ఇంట్లోవాళ్లకి వెళ్లి వస్తాం అని చెప్పి చిన్నగా బయలు దేరుతారు.

ఎంత అనుకొన్న పెళ్లి చేసుకొని గుండెలో చిన్ని బాధ ఉంటుంది గా ఎందుకంటే ఎంతయినా పెరిగిన ఇల్లు పెంచిన పెద్దవాళ్లు పంచుకొనే జ్ఞాపకాలు ఇవ్వని తలుచుకొంటె ఎంతయినా చిన్ని బాధ ఉంటుంది కానీ ఆ అబ్బాయి అంతలా బాధపడుతుంటే తన భార్య తన భర్తను ఓదార్చడానికి చూస్తుంది గని తన కుటుంబాన్ని గుర్తుచేసుకోలేదు ("అందుకేనేమో ఎన్నో సంవత్సరాలుగా పుట్టింటిని  వదిలి ఆడవాళ్లు అత్త గారి ఇంటికి వచ్చిన ఆ ఇంటిలో ఒకరి పుట్టుకకి కారణం అయి తన ఇల్లు చేసుకొంటారు.") తన భర్తను తీసుకొని పోతూవుంటే అబ్బాయి వాళ్ళ  అమ్మ పరిగెత్తుకుని వచ్చి ఊరి చివరిలో చిన్న చెట్టు ఉంది దాని కింద ఒక చిన్ని ఇల్లు కట్టిన దానిలో వుండండి అని చెప్పి వెళ్లిపోతుంది.

కొన్ని రోజుల ఆలా ఆలా ఆ ఇంట్లో గడించారు అమ్మ ప్రేమ లేకుంటే ఎవరి ప్రేమో తెలియదు కానీ ఆ ఇంట్లో ఎప్పుడూ చల్లగా నిద్రవచ్చేది.

ఒక్కరోజు ఏమయిందో తెలియదు ఆ పెద్దచెట్టు ఎండిపోయింది కొన్ని రోజులకి పూర్తిగా చనిపోయింది . ఎండిన మృతదేహం ల అలాగే ఉంది అంతే పలుకు లేదు ఏమి లేదు ఒక్క సరిగా ఇంట్లో వుండే ఆ చల్లగాలి పోయింది అంతే అపుడు అర్ధమయింది ఆ జంట కి ఎవరి ప్రేమ అని ..

నాకు అమ్మ ఇంటిని మాత్రమే ఇచ్చిందని అని అనుకొన్న కానీ కాదు ,

ఇల్లు మనం తల దాచుకోవడానికి ఇచ్చింది కానీ ఈ చెట్టును మనలని చూసుకోవడానికి నాటిందిఅని,

ఇన్నిరోజులు నుండి మన ఇంటి మీద వర్షం పడకుండా గొడుగులా ,

మన నిద్రకు అమ్మ పాడే లాలీ లాలీ అనే పాటలా నాన్న విసిరే విసనకర్ర గాలిలా,

ఎండచూపు మాకు తగలకుండా కాపాడే మంచుకొండ నీడలా,"

ఇన్ని రోజుల మా తో వుంటే తెలియ లేదు కనీసం ని మరణానికి మల్లీ ప్రాణం పోయడానికి ప్రత్నిస్తా ..

చాల రోజులు ఎదురు చూపులు నీతో కొంత సమయం గడుపుదాం అని కానీ కలిసిన ప్రతి క్షణం ఆకాశం అక్షంతలతో స్వాగతిస్తుంటే వాటి నుండి తపించుకోవడానికే సరిపోయింది ..

మాటలతో పలకరించే రోజు లేదు మన స్నేహంలో,

పాటలతో ప్రయాణించే రోజులే ఈ జ్ఞాపకాలు,

నీవు లేని నా పక్కన మూగబోధ నా మాట నిలువున,

కంటిలో నీటి బిందువు నేలను తాకాలని చూసిన,

నువ్వు తిరిగి వస్తావు అని ఆశ నా కంటికి అడుగా మారింది,

కలుదాము నేస్తమా ..

# Part-

వెలుతురు ఎక్కువగా వున్న వేడి సరిపోవడంలే ,

చుట్టూ మంచు కమివేసిన నీరు మంచు తాకిడికి గడ్డకట్టిన నా ఈ దేహానికి చలి సరిపోవటంలే,

వెలుతురు మంచు రెండు నా దేహాన్ని చుట్టిన వాటి వాస్తవం ఒకటి రాత్రి కనపడదు ఇంకోటి పగలు వినపడదు,వీటి లాగే రోజు నీవు కాలు మూసుకొని ఉంటావ్ ఏమో నేను నీయెదుట నిలిచినా నీకు కనపడనిది, నితో ఎంత మాటలాడిన నీకు వినపడనిది,

వెలుతురు లో కి రావాలి అని ఎంతో మంది అనుకొంటారు కానీ నేను కనీసం ని నిద్రలోకి రావాలి అని ఎంత ప్రయతనించిన కనీసం ని కంటి పాపా ను కూడా తాకలేకున్నా,

కనీసం ని కనుల దాకా చేరడానికి నిచనను వాడదాం అనుకొన్న కానీ ని శ్వాస వేడిని తట్టుకోలేకపోయా,

ఎన్నో శబ్దాల చాటున కనీసం నా మాటను చేర్చాలి అనుకొన్న కానీ ని చెవుల రూపానికి న మాటలు స్థంభం ల మారి నేను పంపిన సంగతే మరిచాయి

"కొన్ని సంవత్సరాల క్రితం, ఒక వృద్ధురాలు ఉండేది. ఆమె ఇంట్లో ఒంటరిగా నివసించేది. ఆమెను చూసుకోవడానికి ఆమెకు కుటుంబ సభ్యులు ఎవరూ లేరు, కానీ ఆమెను చూసుకునే ఇంట్లో కొంతమంది సహాయం చేసేవారు ఉన్నారు. దురదృష్టవశాత్తు, కాలక్రమేణా, ఆ వృద్ధురాలు తన దృష్టిని కోల్పోవడం ప్రారంభించింది. ఆమె ఇంట్లో ఒంటరిగా నివసించినప్పటికీ, ఆమె ధనవంతురాలు. కాబట్టి, ఆమె వద్ద అనేక విలువైన వస్తువులు ఉన్నాయి.

ఒకరోజు, ఆమె తన కంటి చూపును పూర్తిగా కోల్పోయింది మరియు తన చూపును తిరిగి పొందడానికి వైద్యుడిని పిలవాలని నిర్ణయించుకుంది. డాక్టర్ వచ్చి ఆమెకు పెద్ద

మొత్తంలో డబ్బు ఇస్తే ఆమెకు చికిత్స చేస్తానని చెప్పాడు. ఆ వృద్ధురాలు ధనవంతురాలు కాబట్టి, ఆమె డాక్టర్ అడిగిన డబ్బు చెల్లించాలని నిర్ణయించుకుంది. కాబట్టి, డాక్టర్ మరుసటి రోజు వృద్ధురాలికి చికిత్స చేయడం ప్రారంభించాడు. కానీ అతను చాలా దురాశతో ఉన్నాడు మరియు ఆమె ఇంటి నుండి అన్ని విలువైన వస్తువులను తీసుకురావాలనుకున్నాడు.

కానీ ఒక రోజు తన బంధువులు తన ఇంటికి వచ్చి తన సంతకం కావాలి ఏదో చికిత్స చేయాలి అని ఆస్థి కాగితాల మీద సంతకం చేయించి కొన్నాడు.

అంతే తరువాత రోజు మనుషులతో వచ్చి ఆ అమ్మాయిని బయటికి నెట్టాడు ఒక్కసారిగా రోడ్డున పది తాను ఆత్మ బలం తో చిన్నగా గుడి వదుకు చేరింది అయితే ఆకలి వేస్తుంది ఏమో తన పేరులా అరుపులు ఆకాశానికి చేరింది.

అయితే దేవుడు ఆ ఆకలి బాధను చూసి ఒక ఆరేటి పండును తన ముందు పడవేసాడు కానీ కనులు కానరావు కదా అందుకు ఆ ఆరేటి పండు యొక్క స్థానాన్ని వెతుకుతూ వుంది . ఆ బాధ చూడలేక ఒక మనిషి ఆ పండును తన చేతిలో పెట్టాడు .

ఆ పండును తిని ఆ అమ్మాయి చిన్న చిరు నావు నవ్వింది అది చూసి ఆ మనిషి కూడా నావి వెళిపోయాడు."

కొని కొని సారులు మన చేతికి అంత రాదు కొని మనం వెతకాలి ఎలాగైతే నా మనసు నుడి ని మనసును వెతకడానికి ప్రయతించానో అలాగే దొరకపోయి ఆ దేవుడు ఎవరినో పంపుతాడు నా చేతికి అందించడానికి..

# Part-9

ఎడారి లో ఏముంది ఇసుక ఎండా తప్ప,

ఆలాంటి ఎడారి లో బ్రతికే ఒక్క జంట.

మనిషి ఆశా జివి ఎంతవున్న సరిపోదు ఇంకా కావాలి అని ఎపుడు పోరాటం చేస్తువుంటాడు ,

అలాంటి మనిషి ఇంటిలో జన్మించిన ఒక్క అబ్బాయి కథ ఇది.

డబ్బు మద్య బ్రతికే ఆ మనుషులు మధ్య ఈ చిన్న పిల్లవాడు నడుస్తుంటే తనను చూసే కళ్ళు లేవు ఆ ఇంటిలో ఆలా ఆలా తన బాల్యం గడుపుతుంటే ఒక్క రోజు తనను బడిలో వేశారు .

ఇంటిలో ఎలాగో అమ్మ నాన్న స్నేహం లేదు కదా కనీసం బడిలో నేనైనా  స్నేహం దొరుకుతుంది ఏమోఅని ఆశ తో బయలుదేరాడు, బడి బండి వచ్చింది ఎక్కాడు బండి ముందుకు కదలడం మొదలుఅయింది .

కిటికీలో నుంచి చూస్తుంటే గడిచే  కాలం ఏమో గాని కదిలే ప్రపంచం ఎంత అందంగా ఉందోఅని ఆలోచిస్తూ అలానే వుండిపోయాడు .

అయితే కొంత సమయానికి బడి లోకి బండి వెళ్ళింది అందరూ దిగారు ఆ అబ్బాయి కూడా దిగాడు తన ముందు తన లాంటి పిల్లలు నవ్వుతూ తిరుగుతుంటుంటే అలానే చూస్తూ వుండిపోయాడు .

ఎప్పుడు తన ఇంటిలో నుండి బయటికి రాని వాడు ఆ నాలుగు గోడలమధ్య అలవాటు పడినవాడు ఒక్కసారిగా ఇలా బయటికి వచ్చేసరికి ఆ నవ్వులు తనకు వింతగా అనిపించింది .ఆలా చూస్తూ తరగతి గదిలోకి వేలాడు

అక్కడ చాలామంది వున్న గది లో ఎవరితో ఎప్పుడూ మాట్లాడని ఆ పిల్లవాడికి ఎలా మాట్లాడాలో తెలియక ఆలా ఒంటరిగా ఒక్క పక్కన కూర్చున్నాడు .

తరగతి గది లో అంత శబ్దం వున్న తన మదిలోని నిశబ్దం తనను శీల లా మార్చింది.

మనిషిని మనిషిగా మార్చడానికి కావలసిన కొన్ని ముఖ్యమైనవి:

1 . ప్రేమ

2 .భక్తి

3 .భయం

4 .ఒంటరితనం

1 .ప్రేమ :

అన్ని ప్రేమల కన్నా అమ్మ ప్రేమ గొప్పది అన్ని ఆనందరు అంటారు మనిషిలో అది అంత త్వరగా కనపడదు కానీ ఓరోజు నేను మొబైల్ చూస్తుంటే అందులో గుంపుగావున్న జింకలను వేటాడడానికి ఒక్క సింహం ఆ గుంపు మీదకి వెళ్ళింది అంతే అన్ని జింకలు పారిపోయాయి అందులో ఓ జింక పిల్ల ఆ సింహం నోటికి చిక్కింది.

ఆ తల్లీ జింక భయపడకుండా ఆ సింహం కి ఎదురుగా నిలిచింది ఆ తల్లీ జింక తన బిడమీదవున్న ప్రేమకి అలాగే తన బిడ్డని కాపాడానికి తన ధైర్యానికి ఆ సింహం ఆ పిల్ల జింకను ఒదిలి వెళ్లిపోయింది .

నిజానికి ప్రేమ అంటే మొదట మనకి తెలిసేది అమ్మ దే అందుకే మాతృదేవోభవ అన్ని మొదట తన స్థానాన్ని ఉంచారు .

అటు వంటి ప్రేమ అందించడానికి అనుకొంటే దేవుడు ఒక్క స్త్రీ ని పంపిస్తారు .

అలాగే ఈ పిల్లవాడికి కూడా తన జీవితంలో మార్పుకోసం ఒక్క అమ్మాయి ప్రరిచయం చేసారు ఆ దేవుడు.

ఎవరితో ఎలా మాట్లాడాలో తెలియక ఆ పిల్లవాడు ఉంటే ఒక్క అమ్మాయి అపుడే వచ్చి తన పక్కన కూర్చింది . తనను చూసి ఆ పిల్లవాడికి ఏదో తెలియని ఊరట మొదలైనది తన వయస్సుకు అది ఏమిటోకూడా తెలియదు కానీ తాను ఎలా ఆలా  నవ్వుతుంది అని చూసి ఆలా చూస్తూ తాను కూడా మొదట నవ్వాడు.

ఆలా తన జీవితంలో మొదటిసారి తనలో జరిగిన ఈ మార్పుకి తనకు ఆశ్చర్యం ఏసింది.